# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 31 అక్టోబర్ 2022


## కార్తీక సోమవారం కళకళ్లాడిన శైవ క్షేత్రాలు



**రామాపురం.అక్టోబర్ 30 ప్రభాతవార్త**

ఎంతో పవిత్రమయిన కార్తీక మాసంలో వచ్చే మొదటి సోమవారం రోజున మండలంలోని పలు దేవాలయాలు అంగరంగ వైభవంగా అలంకరించబడ్డాయి. కార్తీక సోమవారం ప్రజల అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ముఖ్యమంగా మండలంలోని బండపల్లె గ్రామం సమీపంలోని కంబా రాయుని గుట్టపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవాలయంలో కార్తీక సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. అదే గుట్టపై వెలసిన ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయంలో పరమశివుని సన్నిదిలో ప్రజలు కార్తీక దీపాల అలంకరణతో ముస్తాబు గావించారు. హసనాపురం గ్రామ సమీపంలోని మూల స్థానేశ్వర స్వామి దేవాలయంలో రామాపురంలోని హరిహరాలయంలో కల్పనాయుని చెరువులోని కల్పనా దేశ్వరుని దేవాలయంలో, గువ్వల చెరువు ఘాట్‌లోని భవాని శంకరాలయంలో అభయహస్తాంజ నేయ స్వామి దేవాలయంలో, సోమరాయునిపేటలోని అభయహస్తాంజనేయస్వామి ఆలయంలో గ్రామాల్లోని ప్రసిద్ద శైవ క్షేత్రాలలో కార్తీక మాస మొదటి వారాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.

## ప్రజలకు మేలు చేస్తున్న జగన్ సర్కార్

### - ఉపముఖ్యమంత్రి అంజాద్, మేయర్ సురేష్‌బాబు



**కడప కార్పొరేషన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప మేయర్ కె.సురేష్ బాబు అన్నారు. ఆదివారం కడప రవీంద్రనగర్‌లో మాజీ కార్పొరేటర్ జమాల్ వల్లీ, జన్మదినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించారు. విన్నర్ జావీద్, రన్నర్ రెడ్డికి ట్రోఫీ అందజేయడం జరిగింది. జమాల్ వలీకి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. మంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు కడప నగరం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. నా డివిజన్ అభివృద్ధికి పాడుతున్నారని చెప్పారు. సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అజ్మతుల్లా, షఫీ, ప్రసాద్‌రెడ్డి, డా.మురాద్‌బాషా, హయత్‌బాషా, పుత్తా వెంకటసుబ్బారెడ్డి, ఇనయ తుల్లా, చంద్ర స్టీల్, సచివాలయ సిబ్బంది అరుణ్, రాజేంద్ర, ప్రసాద్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## బార్లలో బాదుడు...!



**రాయచోటిఅక్టోబర్ 30 ప్రభాతవార్త**

మద్యం ధరలు చూస్తే మందు బాబులకు తాగకముందే కిక్కెక్కు తోంది. పోనీ ఇంత ధర పెట్టి నచ్చిన బ్రాండ్ తాగుదాం అనుకుంటే ఆ పరిస్థితి లేదు. అదేంటో ప్రభుత్వం మద్యం దుకాణాల్లో కనిపించని ప్రముఖ బ్రాండ్‌లు బార్లలో మాత్రమే పుష్కలంగా దొరుకుతున్నాయి. ఇదే అదునుగా బార్ల యజమానులు మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటు న్నారు. గతంలో షాపుల్లో అన్ని బ్రాండ్‌లు ఉండేవి. ఇప్పుడు అనామక బ్రాండ్‌లు వచ్చాయి. ఈ మద్యం కూడా తాగేందుకు చాలా ఇబ్బందిగా ఉందని అనారోగ్యం పాలవుతున్నట్లు మందుబాబులు చెప్పున్నారు. ఈ నేపద్యంలో మందు బాబులు ఎక్కు వగా పాత బ్రాండ్లపైనే మొగ్గు చూపు తున్నారు. అయితే కింగ్ పిషర్, మ్యాన్షన్ హౌస్, మార్ఫస్, బ్లైండర్స్ ఫ్రైడ్, కైరాన్, వంటి బ్రాండ్‌లు ప్రభుత్వ దుకాణాల్లో దొరకడం లేదు. ఉదాహరణకు ఒక దుకాణానికి రోజుకు 100 కేసులు అవసరమయితే పది కసులతో సరిపెడుతున్నారు. మిగిలిన వన్నీ కొత్త బ్రాండ్‌లతో నింపేస్తున్నారు. అయితే పాత బ్రాండ్‌లన్ని బార్లలో దొరుకుతుండడం గమనార్హం. ప్రభుత్వ దుకాణాలకు రాని సరుకు బార్లకు ఎలా వస్తుంది అన్నది ఇక్కడ ప్రశ్న. ప్రభుత్వ దుకాణాలు ప్రారంభించిన మొదట్లో ఆయా సూపర్వైజర్‌లు వారికి జరిగే సేల్ ప్రకారం బ్రాండ్‌లను ఇండెంట్ పెట్టేవారు. అప్పుడు ఎక్కువ గా పాత బ్రాండ్‌లను ఇండెంట్ పెడుతూ ఉండేవారు. కానీ తర్వాత ఇండెంట్ పెట్టే అధికారాన్ని వారి నుంచి ఎక్సైజ్ అధికారులు లాగేసుకున్నారు. ఇప్పుడు ఏ దుకాణానికి ఏ బ్రాండ్ సరుకు ఎంత పంపాలి అన్నది అధికారులే నిర్ణయిస్తున్నారు. ఇదే సమయంలో బార్ల యజమానులు కూడా ఎక్కువగా పాత బ్రాండ్‌లకే ఇండెంట్ పెడుతున్నారు. ఈ క్రమంలో ఎక్సైజ్ అధికారులు మందుబాబులు ఇష్టపడే బ్రాండ్‌లను బార్లకే కేటాస్తున్నారు. ప్రభుత్వ దుకాణాలకు అరకొరగా సర్దుతున్నారు. అందులోనూ డిస్టరిల నుంచి మద్యం సరఫరా తగ్గుతూ ఉంది. వచ్చిన అరకొర పాత బ్రాండ్‌లను బార్లకు పంపుతూ కొత్త బ్రాండ్‌ల మద్యాన్ని ప్రభుత్వ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ దుకాణాలలో మంచి బ్రాండ్‌లు లేక పోవడంతో ఎక్కువ మంది బార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా బార్లలో దోపిడికి తెరలేపారు. గతంలో బార్లలో బీరు లేదా క్వార్టర్ సీసా ఎంఆర్‌పి పై 50 రూపాయలు అధికంగా వసూలు చేస్తుండేవారు. పెద్ద హోటల్‌లో ఉన్న బార్లలో తప్పితే మిగిలిన అన్ని బార్లలో దాదాపు ఇదే ధరను అనుసరించే వారు. ఇటీవల రూ.70లు అధికంగా వసూలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు కొన్ని బార్లలో మాత్రమే ఈ ధర పాటి స్తున్నారు. డిమాండ్ పెరగడంతో చాలా బార్లలో ధరలు అమాంతం పెంచేశారు. జిల్లాలో కొన్ని బార్లలో ఇస్టాను సారంగా రేట్లతో వసూలు చేస్తున్నారు. ఇంత ధర ఏమిటని మందు బాబులు ప్రశ్నిస్తే బార్లలోని సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. తమకు పలానా రేటుకు అమ్ముకోవా లన్న నిబందన ఏమి లేదు నచ్చిన ధరకు అమ్ముకుంటాం అందరికి మావ మాలు ఇవ్వాలంటే ఆ మాత్రం ధరకు అమ్మక పోతే గిట్టుబాటు కాదంటూ ఓ బార్ యజమాని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతుంటే ఎక్సైజ్‌శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడక

## రూ.2200 కోట్లతో కడప-రేణిగుంట

# జాతీయ రహదారి టెండర్లు పూర్తి

> పచ్చని కొండల పక్కన ప్రకృతి రమణీయంగా నిర్మించనున్న కడప - రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్స్ ఎక్స్‌ప్రెస్ హైవే టెండర్ల ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. అధికారికంగా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ టెండర్ల ప్రక్రియ పరిశీలించి గుత్తేదారులను ప్రకటించాల్సి ఉంది. నిర్మాణ సంస్థను ఖరారు చేసినట్లయితే పనులు ప్రారంభ మయ్యేందుకు మార్గం సుగమమైనట్లే. 2024 చివరికల్లా ఈ రహదారిని పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఎ లక్ష్యం పెట్టుకొంది. ఈ మేరకు ఈనెల 21న టెండర్ల గడువు పూర్తయ్యింది. అందుకే భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. 2200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రహదారికి సంబంధించి 'వార్త' అందిస్తోన్న ప్రత్యేక కథనం





**రాజంపేట అర్బన్, అక్టోబరు 30 ప్రభాతవార్త**

సూరత్ - చెన్నై జాతీయ రహదారి ప్రధాన కారిడార్ నిర్మాణంలో భాగంగా కడప - రేణిగుంట రహదారిని నిర్మించనున్నారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ పద్ధతిలో ఈ రహదారిని నిర్మించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఎ) నిర్ణయం తీసుకొంది. 2 ప్యాకేజిలుగా విభజించి జులై 28న 1వ ప్యాకేజిను 1200 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజిను కడప బైపాస్ సర్కిల్ నుంచి ఓబులవారిపల్లె మండలంలోని చిన్న ఓరంపాడు వరకు 64.2 కిలోమీటర్లు దూరం రహదారిని నిర్మించనున్నారు. 2వ ప్యాకేజిని ఆగస్టు 1న 1000 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. చిన్నఓరంపాడు నుంచి తిరుపతి జిల్లాలోని రేణిగుంట ఎయిర్‌పోర్టుకు వెళ్లే దారిలో చెక్‌పోస్టు వద్ద ముగుస్తుంది. 57.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి కొర్లకుంట, వై.కోట, రైల్వేకోడూరు, బుడుగుంటపల్లె, ఉప్పరపల్లె, శెట్టిగుంట, బాలుపల్లె, మామండూరు, కరకంబాడి, మల్లవరం, కొత్తపాళెం రహదారి మీదుగా రేణిగుంట చెక్‌పోస్టు వద్ద పూర్తవుతుంది. 122 కిలోమీటర్ల ఈ 4 వరుసల రహదారిలో చెయ్యేరునదిపై కిలోమీటరు పొడవున ఓ భారీ వంతెనను రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టనున్నారు. అలాగే శెట్టిగుంట నుంచి 2.5 కిలోమీటర్లు, మామండూరు నుంచి 2.3 కిలోమీటర్లు, రేణిగుంట వద్ద 3.2 కిలోమీటర్లు పొడవు అయిన బైపాస్‌రోడ్లను నిర్మించనున్నారు. 2 రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు నిర్మిస్తారు. 92 సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తారు. పశువులు, ఇతర జంతువులు వెళ్లేందుకు 42 అండర్ పాస్‌లు ఏర్పాటు చేశారు. సర్వీస్‌రోడ్ల వల్ల ప్రధాన రహదారి నుంచి దాదాపు అన్ని గ్రామాలకు అనుసంధానం చేసేందుకు ఇబ్బంది లేకుండా డిజైన్‌లు రూపొందించినట్లు ప్రాథమిక సమాచారం. అందులో భాగంగా 716 జాతీయ రహదారిని విస్తరించనున్నారు. సుమారు 75 కిలోమీటర్లు కొండలు, అటవీ ప్రాంతంలో రహదారి నిర్మాణం జరగనుంది. ఎన్‌హెచ్‌ఎ రూపొందించిన ఈ రహదారిపై రోజు 8 నుంచి 10 వేల వాహనాలు ప్రయాణిస్తున్నట్లు సర్వేలో తేలింది. ఈ వాహనాల రద్దీని నియంత్రించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేవలం 2 గంటల వ్యవధిలో కనీసం 100 కిలోమీటర్ల వేగంతో 2 గంటల్లో చేరుకొనేలా రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణానికి 1066 ఎకరాల భూమిని సేకరించారు. కడప - అన్నమయ్య జిల్లాల్లో దాదాపు ఇప్పటికే అన్ని గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ జరిగింది. భూసేకరణలో చివరి ప్రక్రియ అయిన అవార్డు ఎంక్వైరిని కూడ కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల జాయింట్ కలెక్టర్‌లు చేస్తున్నారు. అవార్డు ఎంక్వైరి పూర్తయినట్లయితే పరిహారం చెల్లించడమే మిగులుతుంది. కాగా ఈ రహదారి నిర్మాణంలో భాగంగా సిద్ధవటం మండలంలోని పెద్దపల్లె, రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట వద్ద 2 టోల్ ప్లాజాలు ఏర్పాటు చేస్తారని సమాచారం. అయితే ఈ రహదారి టెండర్ల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత కేంద్ర ప్రభుత్వం టోల్ ప్లాజాలను ఎత్తివేస్తామని సూచన ప్రాయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా జులై 28న పిలిచిన మొదటి ప్యాకేజి టెండర్లు సెప్టెంబరు 14న తెరవాల్సి ఉండగా మరలా గడువును పొడిగిస్తూ ఎన్‌హెచ్‌ఎ నిర్ణయం తీసుకొంది. అలాగే ఆగస్టు 1న 2 ప్యాకేజి పనులకు సంబంధించి సెప్టెంబరు 16న టెండరు తెరవాల్సి ఉండగా దీనిని కూడ మరలా పొడిగించారు. ఆ తర్వాత ఈనెల 21 నాటికి టెండర్ల గడువు ముగిసింది. ఇప్పటివరకు టెండర్ల గడువును మరలా పొడిగిస్తారనే సమాచారం ఎన్‌హెచ్‌ఎ అధికారిక వర్గాలకు లేదు. దీన్నిబట్టి చూస్తే నెలాఖరు లోగానే టెండర్లు ఓపెన్ చేసి గుత్తేదారులను ఖరారు చేయనున్నారు. గుత్తేదారుల ఖరారు తర్వాత ఈ యేడాది చివరి నాటికి పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కడప - రేణిగుంట నూతన జాతీయ రహదారి నిర్మాణం, కడప - అన్నమయ్య - తిరుపతి జిల్లాలకు గ్రీన్‌ఫీల్డ్ హారంగా మారనుంది.

## శివయ్యా! నీ కోవెల పునర్ధరణపై సర్కార్‌కు దయలేదా?

**మందపల్లె శివాలయం పునరుద్ధరించాలని ప్రతిపాదన ...జలవిలయానికి యేడాది ...కార్తీకమాసానికి భక్తుల విరాళాలతో తాత్కాలిక ఏర్పాట్లు**







**రాజంపేట అర్బన్, అక్టోబరు 30 ప్రభాతవార్త**

జలవిలయం 40 మందిని పొట్టన పెట్టుకొంది. వందలాది ఇళ్లు నామ రూపాలు లేకుండా పోయాయి. భూములు సర్వనాశనం అయ్యాయి. కార్తీక పౌర్ణమినాడే జరిగిన ఈ జల విలయానికి చెయ్యేరునదిలో సుబ్రమణ్యంస్వామి కోవెల సజీవ సాక్ష్యంగా నిలిచింది. సర్కారు నిర్లక్ష్యానికి మందపల్లె పాలేశ్వరం ఆలయం నిర్మాణానికి పట్టుమని పది రూపాయలు నిధులు మంజూరు చేసినా పాపాన పోలేదు. ఎన్నో ఆలయాలకు కోట్ల నిధులు ఇచ్చే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గానికి కూడ శివయ్య మీద దయలేకుండా పోయింది. నాటి జలవిలయ స్మృతులు గుర్తుకు వస్తే ఒళ్లు గగుర్పాటు వస్తోంది. అంతటి వరద భీభత్సం రాజంపేట మండలం మందపల్లె శివాలయంను నామరూపాలు లేకుండా చేసింది. శివుడి ఝటాజూటంలో కొలువైన గంగమ్మ కూడ జలవిలయాన్ని నిలువరించలేకపోయింది. జలవిలయం జరిగి యేడాది కావస్తోంది. విపత్తు కార్తీక మాసంలోనే జరిగింది. మరలా కార్తీక మాసం రానే వచ్చింది. జగన్ సర్కార్‌లో మాత్రం చలనం రాలేదు. కొట్టుకుపోయిన శివపార్వతుల ఆలయాలను పునర్నిర్మిస్తామన్న ఆలోచన రాలేదు. కాదంటే ఈ ప్రాంతానికి చెందిన జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాత్రం మందపల్లె శివాలయంతో పాటు వరదల్లో దెబ్బతిన్న అన్నింటిని పునర్నిర్మించడం జీర్ణోద్ధరణ చేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి కోరారు. అయితే వైవి సుబ్బారెడ్డికి వరద జలవిలయంపై స్పందించలేదు. కనీసం టిటిడి అధికారులను పరిశీలనకు పంపలేదు. దీంతో తమ గ్రామాన్ని కాపాడింది పాలేశ్వరుడే అని భావించి పులపత్తూరు, మందపల్లె గ్రామాల ప్రజలు కార్తీకమాసం ప్రారంభం కావడంతో నేడు మొదటి సోమవారం నాటికైనా తాత్కాలిక ఏర్పాట్లు చేసేందుకు పూనుకున్నారు. పులపత్తూరు గ్రామానికి చెందిన రవి అనేదాత శివాలయం కొట్టుకుపోయిన స్థానంలోనే శివపార్వతుల గుడులు ఉన్న స్థలంలోనే తాత్కాలికంగా ఇటుకలతో గోడలను కట్టించారు. భక్తులు వచ్చేలా ఆది దంపతులకు ఇనుపరేకులతో నిలువనీడ కల్పించారు. వరదల్లో అన్నీ కొట్టుకుపోగా మందపల్లె గ్రామానికి దూరంలో మిగిలిన ఏకైక ఆలయం సుబ్రమణ్యంస్వామి కోవెల. ఈ సుబ్రమణ్యంస్వామి ఆలయాన్ని మాత్రం రంగులు పూసి కార్తీకమాస పూజలు నిర్వహించేందుకు సిద్ధం చేశారు. ఇకనైనా నిద్ర పోతున్న సర్కార్ కళ్లు తెరిచి శివాలయం నిర్మాణానికి చర్యలు తీసుకొంటుందని మందపల్లె, పులపత్తూరు, తొగురుపేట పంచాయతిల పరిధిలోని 10 గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. జగన్ సర్కార్ ముద్దు నిద్రను వీడి ఆది దంపతుల ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకొంటుందో లేదో వేచి చూడాల్సిందే.

## తంబళ్లపల్లె రేషన్ బియ్యానికి రెక్కలు

### - రూ.4కోట్లు కుంభకోణం - డీటీ హరిప్రసాద్ సస్పెండ్






**తంబళ్లపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో ఈ మధ్య కుంభకోణాలకు నిలయంగా మారి మరో మారు రచ్చకెక్కింది. తంబళ్లపల్లె రెవెన్యూ కార్యాలయ ఆవరణలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన రూ.23.75 కోట్ల కుంభకోణం మరువకనే రెవెన్యూ కార్యాలయంలో రూ.4కోట్ల రేషన్ బియ్యం కుంభకోణం బయట పడడంతో తంబళ్లపల్లె ప్రజలు ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాలకు సంబంధించి ఇక్కడి నుంచే రేషన్ బియ్యం సరఫరా జరిగేది. అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ వినోద్‌లు సహజ తనిఖీల్లో భాగంగా గత శనివారం తంబళ్లపల్లె పౌరసరఫరాల గోడౌన్ రికార్డులను తనిఖీ నిర్వహించారు. వారికి తనిఖీల్లో నిత్యావసర సరుకుల పంపిణీలో భారీ అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. అందులో 957 టన్నుల బియ్యం, 2.8 టన్నుల పంచదార, 223 లీటర్ల పామోలిన్, 19.7 టన్నుల కందిపప్పు మాయమైనట్లు రికార్డుల పరిశీలనలో వెల్లడైంది. మాయమైన సరుకుల విషయమై డీటీ హరిప్రసాద్, తాత్కాలిక ఉద్యోగి సదాశివను అధికారులు విచారణ జరిపారు. వారి విచారణలో తాత్కాలిక ఉద్యోగి పొంతన లేని సమాధానాలు చెప్పడం, నాకేమీ తెలియదని చేతులెత్తేయడంతో ఈ పాపం డిటీ హరిప్రసాద్ మెడకు చుట్టుకుంది. మాయమైన సరుకు మొత్తం రెండు మాసాలకు సంబంధించినవిగా అధికారులు తనిఖీల్లో గుర్తించారు. వీరి తనిఖీల్లో ఆర్వోలు ఇవ్వకపోవడం, కంప్యూటర్ పని ఏయడం లేదని అసలు డిప్యూటీ తహసీల్దారు పర్యవేక్షణ పూర్తిగా కొరవడడంతోనే ఈ కుంభకోణం బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్‌కు పౌరసరఫరాల గోడౌన్ ఇన్ ఛార్జిగా, ఎన్నికల డీటీగా, జనరల్ డీటీగా త్రిపాత్రాభినయం చేయడంతో పౌర సరఫరాల పంపిణీపై నిర్లక్ష్యంతోనే ఈ అవకతవకలకు కారణం అయింది. అధికారులు తనిఖీఓ సమయంలో కేవలం 55 బస్తాల బియ్యం, 20 కేజీల కంది పప్పు, 149 లీటర్ల పామోలిన్ లెక్కతేలగా శనివారం రాత్రి సీజ్ చేసి ఉన్నతా ధికారులకు నివేదికలు ఇచ్చినట్లు డీఎం శ్రీనివాసులు తెలిపారు. గోడన్ అవకతవ కలపై ఆర్డీవో తో పాటు పౌరసరఫరాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా మని ఇందుకు కారణమైన డీటీని సస్పెండ్ చేసి తాత్కాలిక ఉద్యోగి సదాశివను విధుల నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. వీరు విచారణ జరిపి అవినీతి రుజువైతే ఆర్ఆర్ చట్టం ప్రయోగించి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఆయన విలేకరు లతో చెప్పారు. రేపటి నుంచి కార్డుదారులకు రేషన్ సరఫరా నిరాటంకంగా పంపిణీకి పీలేరు పౌరసరఫరాల శాఖ డీటీ సుబ్రమణ్యంకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు చెప్పారు. రేషన్ సరుకులు మాయంపై డీఎం శ్రీనివాసులు వివరణ ఇస్తూ పూర్తి స్థాయిలో రేషన్ డీలర్లతో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ సరుకుల మాయమైన విషయం బయటకు రావడంతో కలకలం రేగింది. గతంలో ఇంత పెద్ద ఎత్తున రేషన్ సరుకుల అవినీతి జరగలేదని సంబంధిత రెవెన్యూ అధికారులు, ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. డీఎం శ్రీనివాసులు వెంట అసిస్టెంట్ మేనేజర్ వినోద్, ఇన్‌ఛార్జి డీటీ సుబ్రమణ్యం, మండల రెవెన్యూ అధికారి రవి నాయక్, వీఆర్‌వో రమణ, వీఆర్‌ఏ ప్రసాద్ పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధిలో సీఎం సరికొత్త అడుగులు

### - గడప గడపలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి.అక్టోబర్ 30 ప్రభాతవార్త**

సంక్షేమ అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త అడుగులు వేస్తూ జనం మెచ్చే విధంగా ముందుకు పోతున్నట్లు రాయచోటి శాసన సభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం గడపగడపకు కార్యక్రమం రాయచోటి పట్టణంలోని 7, 6 వార్డులలో నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందస్తున్న పథకాలను వివరిస్తూ సమస్యలపై ఆరాదీస్తూ శ్రీకాంత్ రెడ్డి తనదైన శైలిలో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు దాదాపు 90 శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాల బావుటా ఎగరవేయడం జరిగిందన్నారు. వీధులలో త్రాగునీరు సక్రమంగా అందాలని డ్రైనేజిలు శుభ్రంగా ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆఫీస్ హోటల్ వీధిలోని సింటెక్స్ నీటి ట్యాంక్‌కు కుళాయిలు ఏర్పాటు చేసి నీరు అందించాలని అధికారులకు సూచించారు. కొత్తపల్లెలో అదనపు అంగన్‌వాడీ ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సయ్యద్ యాసీన్ 10వ తరగతి విద్యార్తికి 3 చక్రాల సైకిల్ శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఫయాజ్‌బాష, ఫయాజుర్ రెహ్మాన్, స్థానిక కౌన్సిలర్‌లు ఇర్ఫాన్ రౌనఖ్, జాకీర్, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, కొలిమి చాన్‌బాష, ఫయాజ్ అహ్మద్, ఈశ్వర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టీడిపితోనే అన్ని వర్గాల అభివృద్ధి

### -మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

**గాలివీడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



టీడిపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే అన్ని వర్గాల అభివృద్ధి చెందారని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండలంలోని ప్యారంపల్లె పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గత టీడిపి హయాంలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశబెట్టి అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడం కోసం స్ప్రింకలర్లు, పైపులు, డ్రిప్స్, ఎరువులు, విద్యుత్ మోటర్‌లు వంటివి రైతులకు ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. నేడు ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. గత ప్రభుత వ్వంతో పోల్చుకుంటే నిత్యవసర వస్తువులు ధరలు 200 రెట్లు పెరిగాయని పేద ప్రజలు వీటిని కొనే పరిస్థితిలో లేరని తెలిపారు. బడుగు బలహీన వర్గాలతో పాటు రైతులుకు న్యాయం జరగాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గీదర ఈశ్వర్ రెడ్డి భార్య రెడ్డెమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కె.లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు చిన్నపరెడ్డి, మహమ్మద్ రియాజ్, టిడిపి రాష్ట్ర గిరిజన నాయకుడు మీటే నాయక్, టిడిపి ప్రధాన కార్యదర్శి వీర రాఘవులు, టిడిపి నాయకులు ధర్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు వాసులకు మహర్దశ

### జగనన్న కాలనీల ఏర్పాటుకు రంగం సిద్ధం ..

వార్త II వ పేజీలో

## గుంటలు, చెరువులు ఆక్రమణ

**ఓబులవారిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:**



చెరువులను, కుంటలను ఆక్రమిస్తున్న వారిపై కొరఢ ఝుళిపించాలని, ప్రభుత్వం కఠినమైన చట్టాలు తెచ్చినా వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా కొన్ని కంపెనీలు యథేచ్ఛగా గోవిందమ్మ కుంటను ఆక్రమించి అందులో బెరైటీస్ ఖనిజాన్ని డంప్ చేస్తూ వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారు. పలుమార్లు పత్రికలలో వార్తా కథనాలు వచ్చినా మొక్కుబడిగా సర్వేలు చేస్తూ మమ అనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ కుంట భూములను అన్యాక్రాంతం కాకుండా ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని గోవిం దంపల్లె ప్రజలు వాపోతున్నారు. కొంత మంది అలైనేషన్ కింద కొంత భూభాగాన్ని ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసి ఆపై మూడింతల భాగాన్ని ఆక్రమించి యథేచ్ఛగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. కడప-చెన్నై ప్రధాన రహదారి కోడూరుకు వెళ్లే మార్గమధ్యలో కుడివైపున ఉన్న ఒక బడా కంపెనీ బెరైటీస్ వ్యాపారం చేసే యాజమాన్యం కుంటను ఆక్రమించి ముగ్గు రాయిని డంప్ చేసి వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారని వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వానికి చెందిన చెరువులు, కుంటలు కాపాడి వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలు ఇంకిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


**కృతజ్ఞతాభివందనాలు**

**YSR జిల్లా రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్**

Reg: 132/2016, ప్రొద్దుటూరు.



అధ్యక్షులు : కందుల మునిరెడ్డి (KMR), ప్రొద్దుటూరు.

గౌరవాధ్యక్షులు : నరసింహ నాయుడు, బద్వేలు. నాగభూషణం, ప్రొద్దుటూరు.

ఉపాధ్యక్షులు : ఖదీర్ అహ్మద్, కడప, అల్లాబకాష్, బద్వేలు.

కార్యదర్శి : రామాంజనేయులు (అంజి).

సహాయకార్యదర్శి : షబ్బీర్, వేంపల్లి. కోశాధికారి : గుండు మల్ల శ్రీనివాసులు (శివ) ప్రొద్దుటూరు, మెంబర్స్ : ఇక్బాల్, కడప. యం. వెంకటసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు. మరియు 17 మంది కార్యవర్గ సభ్యులు.

మాపై నమ్మకముంచి 82 మంది రైస్‌మిల్ ఓనర్స్ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా కృతజ్ఞతలు

## కార్తీకమాసం... భక్తులతో శోభాయమానం

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన వెలసి ఉన్న శివాలయం (భుజంగేశ్వర దేవాలయం) కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శోభాయమానంగా శివాలయాన్ని విద్యుత్తు కాంతులతో ఏర్పాట్లను దేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు అద్భుతంగా తీర్చిదిద్దారు. సోమవారం నుండి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాల యాన్ని చక్కటి అలంకరణతోను, విద్యుత్తు కాంతులతోను శుభ్రతకు ప్రతీకంగా ఏర్పాట్లను చేసి సోమవారం తెల్లవారుజామునే భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయ దంలో ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, భక్తులు ఎంతో అభినందనలతో ముంచెత్తు తున్నారు. ఉదయమే అల్పాహార విందుకు, మధ్యాహ్నం భోజనానికి దేవాల యాన్ని పూలతో సుందరీకరణ చేసి స్వామి దర్శనం కోసం భారీకేడ్‌లను ఏర్పాటు చేసి స్వామివారిని మునుపెన్నడూ లేనివిధంగా అద్భుతంగా దేవాలయాన్ని సుందరీకరణ చేయడంతో రోడ్డుపై వెళుతున్న భక్తులు ఒక్కసారిగా దేవాలయాన్ని చూడడంతో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత సుందరీకరణగా ఉన్న శివా లయాన్ని చూసిన వెంటనే భక్తులు ఏర్పాట్లు చేసినందుకు ఛైర్మన్‌కు అభినం ద నల వెల్లువ కురిపిస్తున్నారు. సోమవారం రైల్వేకోడూరు శాసనసభ్యులు, కొర ముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివ సాయి కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు ఆలయ కమిటి తెలిపింది. దాదాపు 3 వారాలు జరగనున్న కార్తీక మాసోత్సవాలను భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశామని, సాయంకాలం వేళ కార్తీక దీపాన్ని ఏర్పాటు చేస్తున్నామని, భక్తులందరూ విరివిగా పాల్గొని స్వామివారికి కృతజ్ఞత అర్పణాలు చెల్లించనున్నట్లు భక్తులు పేర్కొన్నారు.

## కడపలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**



కడప జిల్లాలో 2023 సంవత్సరం జనవరి 7, 8 తేదీల్లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జరుగనున్నా యని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, కడప జిల్లా వాసి రాజశేఖర్ రాహుల్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మనం నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి చెందు తున్నప్పటికీ అదే స్థాయిలో సమాజంలో అశాస్త్రీ దృక్పథాలు పెరిగిపోతున్నా యని, ఆశాస్త్రీయ అంశాలను పాలకులే పెంచి పోషిస్తున్నారని సమాజం తిరోగమనంలో పయనిస్తూ ఉందని ఇలాంటి సందర్భాల్లో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశలో చెకుముకి సైన్స్ సంబరాలను కడపలో అన్ని ప్రసా సంఘాలను, సైన్స్ అభిమానులు శాస్త్ర దృక్పథ ఆలోచన కలిగిన మేధావి వర్గాన్ని అందరినీ కలుపుకొని పెద్ద పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున నిర్వహించదలచామన్నారు. ఆదివారం నగరంలోని నెహ్రూ పార్క్ ఎదురుగా ఉన్న హ్యాపి కిడ్స్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు బాల భయన్న అధ్యక్ష తహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి జనవిజ్ఞాన వేదిక నాయకులు కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు డాక్టర్లు హాజరయ్యారు. రాష్ట్ర సైన్స్ సంబరాలు విజయవంతం చేయుటకు ప్రణాళిక రూపకల్పన చేయుటకు హాజరైన మిత్రులందరూ సలహాలు, సూచనలు అందించడం జరిగిందన్నారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు రఘునాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర నాయకులు ఏడీ దేవదత్తం, ఎన్‌కే సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు బాలు గారి వెంకట సుఙబ్బయ్య, ఆర్ ఆర్ హాస్పిటల్ హార్ట్ స్పెషలిస్ట్ ప్రసాదరాజు, జిల్లా సమతా కన్వీనర్ పద్మావతి, కడప నగర ప్రధాన కార్యదర్శి జేష్టాది వసంత్, చెకుముకి జిల్లా కన్వీనర్ పైడికాల్వ కిరణ్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్, జిల్లా నాయకులు మస్తానయ్య, సీఐటీయూ నాయకులు మనోహర్, శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేంద్ర, సురేష్‌నాయక్, అన్నమయ్య జిల్లా నుంచి జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి కృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నరసింహా, జనవిజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక విభాగం నాయకులు రంగనాయకులు, నగర ఉపాధ్యక్షులు అబ్దుల్ కరీముల్లా, జిల్లా కోశాధికారి సమీర్ బాషా, జిల్లా కార్యదర్శి వెంకట రామరాజు, గౌరీశంకర్, నంగా రాజేష్, గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీలను నిర్లక్ష్యం చేస్తున్న జగన్ సర్కార్

**కడప కార్పొరేషన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఎస్సీలకు పెద్ద పీట వేస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పేర్కొన్నారు. ఎస్సీ నాయకుడిని దేశానికి రాష్ట్రపతి చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే అన్నారు. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు. కేంద్రంలో మంత్రులుగా 12 మంది ఉన్నారన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ ఆశయా లను కొనసాగిస్తున్నారని సంతోసం వ్యక్తం చేశారు. బస్తీ సంపర్క్ అభి యాన్‌లో భాగంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్ కల్యాణ్ ఆధ్వర్యంలో కడపలోని మాచుపల్లె బస్టాండులో బస్తీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ యాదవ్, మీసాల ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 1.10 కోట్ల మందది జనాభా కలిగిన ఎస్సీలను జగన్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ కాలనీలలో మౌలిక వసతులు, స్మశాన వాటికలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో 5వేల ఎస్సీ కాలనీలలో వీధిసభలు నిర్వహించి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం గురిం చి ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కళ్యాణ్, శాలి వాహన, వెంకటేశ్వర్లు, హరినారా యణ, శివకేశవ, పవన్‌కుమార్, లక్ష్మణ్ రావు, శ్రీరంగప్రసాద్, మల్లికార్జున, నవీన్, పద్మావతిబాయి పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు చేయూత అభినందనీయం

**బద్వేలు అర్బన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :**



అనేక కారణాలతో ఆసరా కోల్పో యిన అనాథ వృద్ధులకు ప్రతి ఒక్కరూ ముందు కొచ్చి సహాయ సహకారాలు అందించినపుడే వారిలో అనాథ అనే భావన కోల్పోయి సంతోషంగా గడుపుతా రని లైఫ్ మెడికల్ స్టోర్ అధినేత బీమారెడ్డి, దుంపల నాగమల్లారెడ్డి, బండి ఓబుల్ రెడ్డి అన్నారు. ఆదివారం కీ॥శే॥ నిమ్మకాయల రాజారెడ్డి నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుగంగ కాలనీలో ఉండే అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం, స్వీట్లు, పండ్లు, తినుబండా రాలను వారి కుటుంబ సభ్యులు నిమ్మ కాయల బీమారెడ్డి, సతీమణి సునీత చేతుల మీదుగా వితరణ చేశారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుంపల నాగమల్లారెడ్డి, బండి ఓబుల్ రెడ్డి లు మాట్లాడుతూ నిమ్మకాయల రాజారెడ్డి మంచితనానికి మారుపేరుగా నిలిచి ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలిగేలా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం సంతోషకరం అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ పిడతల రవి కుమార్, పిడతల బాలస్వామి, లైఫ్ మెడికల్ స్టోర్ సిబ్బంది బాష, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**రాజుపాళెం,అక్టోబర్30,ప్రభాతవవార్త**



మండల పరిధిలోని చిన్నశెట్టిపల్లె గ్రమానికి చెందిన బక్కోళ్ళ రాంపుల్లయ్య (47)అనే యువకుడు చేసిన అప్పులు తీర్చలేక విరక్తితో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఓచెట్టు కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విష యమై యస్ఐ రాజగోపాల్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల కథనం మేరకు రాంపుల్లయ్య ఇంటి నిర్మాణంంకోసం చేసిన అప్పులు తీరకపోటంతో రాజుపాళెంలోని బ్రాందీషాపు ఎదురుగా ఉన్న ఓచెట్టుకు ఉరివేసు కొని ఆత్మహత్య చేసున్నాడు, కూలీసనులు,అటోబాడుగలులేక ఇలా అత్మ హత్య చేసుకొని ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానంను వ్యక్త చేసినట్లు తెలిపారు. మృతుడు మాజీ సర్పంచ్ గతంలో యస్‌సి కేటగిరి క్రింద గ్రామసర్పంచ్‌గా ఎన్నుకోబడ్డాడు. ఆయనకు బార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పెన్షనర్లకు డిఏ బకాయిలు చెల్లించండి : ఎపిటిఎఫ్

**ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 2018 సంవత్సరం నుంచి రావ లసిన కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపా ధ్య క్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 2018 సంవత్సరం నుంచి రావల సిన ఐదు విడతల కరువు బత్యం బకాయిలను ఏప్రిల్ చివరినాటికి చెల్లిస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కేంద్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల డిఏలను ప్రకటించగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డిఏ కూడా ప్రకటించక పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఎపిజియల్ ఐసి చివరి మొత్తాల చెల్లింపు లోను, ఋణాల మంజూరుకు ఏడాది కాలం పడుతోందన్నారు. సంపాదిత శెలవుల ను నగదుగా మార్చడానికి దరఖాస్తు చేసుకుంటే ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. నెల నెలా ఉద్యోగులందరికి ఒకటవతేదీన వేత నాలు కూడా సక్రమంగా చెల్లించడం లేదన్నారు. సమావేశంలో రాష్టఆడిట్ కమిటి సభ్యు డు క్రిష్ణారెడ్డి, రాష్టకౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి,జిల్లా కార్యదర్సి రమేష్ రెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సయ్యద్ భాష, జిల్లాకౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, అమీన్, విష్ణువర్ధన్, వరప్రసాదరెడ్డి, జాన్ సురేష్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఐరన్‌మాన్ ఐక్యతా దినోత్సవ పరుగు పోటీలు

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పుర స్కరించుకొని (భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) ఆది వారం ఉదయం 6 గంటలకు ఐరన్ మ్యాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఐరన్ మాన్ ఐక్యతా దినోత్సవ పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఏపి నుండే కాక గుజరాత్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులతో తల్లి దండ్రులు విచ్చేయడం, వీరికి వీక్షకులు జత కావడంతో క్రీడా ప్రాంగణము జన సంద్రమైంది. ఈ సందర్భంగా నిర్వాహక సంఘం చైర్మన్ ఉండేల రామనాథరెడ్డి విజేతల వివరాలను వెల్లడిస్తూ విద్యార్థిను లకు, మహిళలకు 3 కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం వై పూజిత (ఏలూరు) కు 10,000, ద్వితీయ స్థానం బి సంధ్య (కడప)కు 7,500, తృతీయ స్థానం కృపా ప్రిన్స్ (నెల్లూరు)కు 5,000, ప్రోత్సాహక బహుమతి సి శిరీష, యస్ మోక్ష (ప్రొద్దుటూరు) 2,000, బాలురకు 5 కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం ఎ భార్గవ్ (నంద్యాల)కు 10,000, ద్వితీయ స్థానం కే మల్లికార్జున (కడప)కు 7,500, తృతీయ స్థానం యస్ వరుణ్ సంతోష్ (నెల్లూరు)కు 5,000, పురుషులకు 10 కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం బి రమేష్ (హైదరాబాద్)కు 10,000, ద్వితీయ స్థానం బి శివగంగ (కడప)కు 7,500, తృతీయ స్థానం కే సురేష్ (కర్నూలు)కు5,000, ప్రోత్సాహక బహుమతి హరి రామ్ (అహ్మదాబాద్), 2,000, మహిళలకు 10 కిలోమీటర్ల పరుగు పందెం లో ప్రథమ స్థానం జి శిరీష తెలంగాణ కు 5,000, ద్వితీయ స్థానం బి: కరుణశ్రీ (విశాఖపట్నం) కు 3000, తృతీయ స్థానం ఎస్ భవాని (తమిళనాడు) కు 3000, ప్రోత్సాహక బహుమతి ప్రవల్లిక (తెలంగాణ) కు 3,000, పురుషు లకు. 21.1 కిలోమీటర్ల హాఫ్ మెరాథాన్ పరుగు పందెంలో ప్రథమ స్థానం ఆర్ రమేష్ చంద్ర (తెలంగాణ) 21,000, ద్వితీయ స్థానం టీ బ్రహ్మారెడ్డి (నంద్యాల)కు 16,000, తృతీయ స్థానం బి నవీన్ (కర్నూలు)కు 10,000, ప్రోత్సాహక బహుమతి గౌతమి బాయ్ (అనంతపురం) 5,000 సాధించారని వివరించారు. పోటీల నిర్వ హణకు సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి 20 మంది అధ్యాప కులు, 50 వ్యాయామ ఉపాధ్యాయులు 50 మంది రాయలసీమ వ్యాయామ విద్య కళాశాల విద్యార్థులు పలు పాఠశాలలు, కళాశాలు నుండి వాలంటీర్లను నియ మించామని తెలిపారు. స్థాని కేతులందరికి ఉచిత వసతి భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న జగన్ : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త**



సమాజమే దేవాలయం, ప్రజలే దేవు ళ్లు అనేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గా ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకా లను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తు సంక్షేమ రథసారథిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీ భగత్ సింగ్ కాలనీలో ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు మన ఫ్రభుత్వం పర్యటన కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొదటినుండి తనపట్ల ప్రజలు ఎనలేని అభిమానాన్ని చూపుతూ వస్తున్నా రని, తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. ముఖ్య మంత్రి ప్రతి అక్కాచెల్లెమ్మలకు భరోసా కల్పించేలా పథకాలను ప్రవేశపెట్టి విజయ వంతంగా అమలు చేస్తున్నారన్నారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందిస్తూ గ్రామంలో కాలువలు, రోడ్లు తదితర మౌళిక వసతులు ఏర్పాటుకు కోటి రూపాయలు నిధులు మంజూరు చస్తామన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, ఉప మండలాధ్యక్షుడు ఆసం దస్తగిరెడ్డి, గోపవరం పంచాయతీ సర్పంచ్ గద్దె మోష, ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ దేవి శ్రీ ప్రసాద్ రెడ్డి, ఎంపిటిసిలు వసుందర, మహేశ్వర్ రెడ్డి, భూసం రవీంద్ర, కోఆప్షన్ ఖాదర్ భాషా, వైసిపినాయకుడు గంజికుంట శివారెడ్డి, వార్డు మెంబర్లు వైఎస్సార్సీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన ఆర్తో మెగా వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవ సందర్భంగా డాక్టర్ జి సర్వేశ్ ఆధ్వర్యంలో హోమస్ పేటలోని శ్రీ సంజీవిని ఫిజియో థెరపీ ఆర్థో అండ్ న్యూరో రిహాబిలి టేషన్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన ఉచిత ఎన్నికల సాంద్రత పరీక్ష మెగా వైద్యశిబిరం విజయవంతమైనట్లు డాక్టర్ జి సర్వేష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి ఎముకల సాంద్రత పరీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎముకల సాంద్రతను బట్టి సూచనలు సలహాలు తగు వ్యాయామాలు చేయాలని ఆయన సూచించారు. నడుము నొప్పి భుజము నొప్పి మణికట్టునొప్పి సయాటికా నొప్పి పక్షవాతం మూతి వంకర లాంటి సమస్యలకు అత్యాధునిక ఎలక్ట్రో థెరపీ ద్వారా చికిత్స అందిస్తామన్నారు. ముందుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. చల్ల రాజగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ జి సర్వేష్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల సాంద్ర త పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఇలాంటి మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో డాక్టర్ రాజా రామ మోహన్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ బాలు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలు రికవరి

**రాజుపాళెం,అక్టోబర్30,ప్రభాతవార్త**



రెండు రోజుల క్రితం చోరికాబడిన వృద్ధురాలి బంగారు ఆభరణాలను సిఐ మధుసూధన్‌గౌడ్ ఆధ్వర్యంలో, యస్ఐ రాజగోపాల్ తన సిబ్బందితో కలిసి ఆది వారం దొంగను పట్టుకొని ఆభరణాలను రికవరీ చేశారు. ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారు వారి అభినందించారు. కారులో వృద్దురాలిని ఎక్కించుకొని ఆభరణాలను దోచుకొని వుడాయించిన దొంగను, కారుతో సహా ఒకగొలుసు, ఒక కుంగరం, జతకమ్మలు, 32 గ్రాముల బంగారు ఆభరణాలను రెండు రోజుల్లో పట్టుకొని కేసును చేధించిన పోలీసును పలువురు అభినందించారు.

# హర హర మహాదేవ శంభో

### నేటి నుండి వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

**చాపాడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



ప్రసిద్ధశైవ క్షేత్రాలలో పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం పేరుగాంచినది. శివునికి ఇష్టమైనకార్తీక మాస పూజలుఅల్లాడుపల్లె దేవస్థానం నం దుప్రతి సోమవారంఅత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కాలజ్ఞాన వేత్తశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిస్వయంగా వీర భద్ర స్వామివిగ్రహాన్ని మలచిప్రతిష్టించిన పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామితో పాటు. కేదారేశ్వర స్వామి. దేవతామూర్తులు కొ లువై ఉన్నారు. ఈ ప్రసిద్ద పుణ్యక్షేత్రానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తూ ఉంటారు . కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై వెలసిన శ్రీ వీరభద్ర స్వామి కి కార్తీక మా సంలోవిశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ప్రతి సోమవారం . ఉత్సవాలు జరిగే రోజులలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుం టారు ఆలయ సమీపంలో ఉత్తర. దక్షిణం వైపు ప్రవహించే కుందునది కలదు. ఈ ప్రసిద్ద పుణ్యక్షేత్రానికి మైదుకూరు నుండి ప్రొద్దుటూరు కి వెళ్లే మార్గంలో చాపాడు మండలంలో అల్లాడుపల్లె వద్ద ముఖద్వారం ఆర్చిలు ఏర్పాటు చేశారు.

## పాలక ప్రభుత్వాలు మారినా గ్రామీణ రోడ్ల పరిస్థితి మారదా...?

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 30ప్రభాతవార్త:**



బి.కోడూరు మండలంలోని గోవిందాయపల్లె గ్రామ సమీపంలో ఉన్నటువంటి గోవిందాయ పల్లె నుండి పోరుమామిళ్ళమండలతంలోని పేరంగారిపల్లె వెళ్లే ప్రధాన రహదారి పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినా కొన్ని సంవత్సరాల నుండి ఆ రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదు. పేరంగారి పల్లె నుండి దాదాపు 20 నుండి 30 మంది విద్యార్థులు గోవిందాయపల్లె గ్రామానికి విద్యను అభ్యసించేందుకు పాఠశాలకు వస్తుంటారు. చిన్నపాటి వర్షం పడితే చాలు ఆ రోడ్డుపై విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే రోడ్డు మొత్తం బురద గుంతలతో, కంపచెట్లతో మునిగిపోయి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అదే విధంగా గతంలో ఎపిఎస్ ఆర్టీసి బస్సు కూడా వెళ్లేదని ఆ సౌకర్యా లన్ని ఇప్పుడు నిలిపివేశారు. వర్షం పడితే ఆ రోడ్డులో ద్విచక్ర వాహనం మీద ప్రయాణించాలం టే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాలని రైతులు ఆరోపి స్తున్నారు. పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసి అర్జీలు అందించిన ఈ రోడ్డును పట్టించుకోవడంలేదని రైతులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఇచ్చే హామీల్లో ఏ ఒక్కటి నెరవేరడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరారు. మా గ్రామానికి ఇతర గ్రామాల రాకపోకలకు సౌకర్యం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిచో జిల్లా కలెక్టర్ దృష్టికి, ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్తామని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా వారి రోడ్డు సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### - కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**



నగరంలోని సబ్‌జైలు దగ్గర ఉన్న ఉస్మాన్ మస్జీద్‌లో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొహ్మద్ ప్రవక్త జీవిత విశేషాల గురించి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైదరాబాదు నుంచి మదరసా ఏ రషీదియ ప్రిన్సిపల్ ముఫ్తి అహ్మదుల్లా నిసార్, సభాధ్యక్షులుగా కడప ఇస్లామిక్ సొసైటీ ఛైర్మన్ షేక్ మస్తాన్ సాహెబ్, గౌరవ అతిథులు ఉమేర్ జ్యువెలర్స్ అధినేత షేక్ అల్లాబకాష్, అప్సర్ ఖాన్ ఫౌండేషన్ ఛైర్మన్ అప్సర్‌ఖాన్, అమీన్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ షేక్ నయీం, ఏపీ ట్రాన్స్‌కో ఏడీ చాంద్‌బాషా, నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 1220 మంది విద్యార్థినిలు, విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే సీనియర్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతి రూ.5వేలు, మూడో బహుమతి రూ.2వేలు ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పాల్గొన్న విద్యార్థులకు మరియు మదరసా విద్యార్థులకు కూడా బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు అనంతరం అతిథులను గనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ డా.ముక్తార్ అహ్మద్, దర్మ పరిచయ కమిటీ కన్వీనర్, సయ్యద్ అహ్మద్ (బాబు బాయ్) మదరసా ఉస్మాన్ ప్రిన్సిపల్ ముఫ్తి అబ్దుల్ వదుద్ నదివి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మృత దేహం లభ్యం

**దువ్వూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో శనివారం సాయంత్రం కేసీ కాలువలో గల్లంతైన బాలుడి మృతదేహం ఆదివారం లభించింది. శనివారం సాయంత్రం బహిర్భూమికి వెళ్లి కాలు జారి దువ్వూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన జాషువా కేసీ కాలువలో గల్లంతయ్యాడు. ఆదివారం ఎస్సై కేసీ రాజు ఆధ్వర్యంలో గత ఈతగాళ్లతో గాలించారు. ముందుగా కేసీ కాలువ అధికారులతో చర్చించి కాలువ లో నీటి మట్టాన్ని తగ్గించి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందిరమ్మ కాలనీకి 150 మీటర్ల దూరంలో బాలుడి మృతదేమం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## మాజీ మంత్రి జవహర్ క్షమాపణలు చెప్పాలి

**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 30 ప్రభాతవార్త**



రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ దేశ ద్రోహి అంటూ వ్యాఖ్యలు చేసి అవమా నించిన మాజీ మంత్రి జవహర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని మానవ హక్కుల పరిరక్షణ రాయలసీమ వైస్ ఛైర్మెన్ రవి బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్యార్థి వయసు నుండే ఉద్యమ నేపథ్యంతో వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి గత 40 సంవత్సరాలుగా దళిత వర్గాలపై జరిగిన ప్రతి దాడికి వ్యతిరేకంగా గళం విప్పి ఆధిపత్య వర్గాలపై ధైర్యంగా పోరా డిన వ్యక్తి మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఇప్పటికి పూరి గుడిసే ఆయన నివాసం అని, నీతి, నిజాయితీలతో ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా తన పూర్తి జీవితాన్ని దళిత, బడుగు, బలహీనవర్గాల హక్కుల పోరాటం కోసం త్యాగం చేసిన వ్యక్తి విక్టర్ ప్రసాద్ అన్నారు.

## ఎంఈవో చెన్నయ్యకు ఘన సత్కారం

**బద్వేలు అర్బన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :**



బద్వేలు, గోపవరం ఇన్‌ఛార్జ్ మండల విద్యా శాఖ అధికారిగా ఒకటిన్నర సంవత్సరం పాటు పనిచేసి అక్టోబరు 1వ తారీఖున రిలీవ్ అయిన నిమ్మకాయల చెన్నయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఏ.వి.రమ ణయ్య విజయకుమార్, సుజాత, కె.లక్ష్మీ నరసింహాలకు బద్వేలు మండల విద్యా శాఖాధికారి ఎల్ నాగయ్యకు స్వాగతం పలికి పలువురికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో చెన్నయ్య మాట్లాడుతూ బద్వేలు మండల పరిధిలోని ఉపాధ్యాయుల సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనలు అందించే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వెంకటసుబ్బా రెడ్డి, బద్వేలు మండల ఉపాధ్యాయులు రాజశేఖర్ ఆచారి, పబ్బతి చక్రపాణి, వెంకటసుబ్బయ్య, తిరుపతిరెడ్డి, శివ ప్రసాద్, సుబ్బరాయుడు, శివశంకర్ రెడ్డి, పాలా శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముంపు వాసులకు మహర్ధశ

### జగనన్న కాలనీల ఏర్పాటుకు రంగం సిద్ధం ..



**రాజంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**

ఎన్నోఏళ్లుగా ముంపుకు గురై తలదాసుకోను గూడులేని సోమశిల నిరాశ్ర యులైన, చుక్కయాపల్లి, చాపరోపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200ల కుటుం బాల వెనుకబడిన కులాల వారికి తలదాసుకోనేందుకు, నివాసాలా మహర్దశ కల్గిం ది. ఎన్నోఏళ్లుగా, ముంపుకు గురై సోమశిల నిరాశ్రీయులకు జగనన్న కాలనీ నిర్మించనున్నారు. చుక్కాయలపల్లి చాపరోల్లపల్లె గ్రామలకు చెందిన సుమారు 200 గ్రామాలకు చెందిన కుటుంబాల వారికి నివాస గృహాలు ఏర్పాటు నిర్మించనున్నారు. నందలూరు మండలంలోని గ్రామాల ముంపువాసులకు ఎమ్మెల్యే మల్లికార్జున రెడ్డి సహకారంతో ఇళ్ల నిర్మాణం సాకారం కానుంది. ఈ ఇళ్ళ నిర్మాణం కోసం రాజంపేట మండలంలోని సర్వే నెం. 829లో బంజరు భూములను మార్కెట్ కమిటి ఛైర్మన్ సుబ్బారెడ్డి సుమారు కోటి రూపాయలకు కొనుగోలు చేసి దాతృత్వం చాటుకున్నారు. త్వరలోనే ఇక్కడ ఇళ్ళ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. అంతే గాక, రూ.5 లక్షలతో ఈ కాలనీలో రోడ్డును నిర్మించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా రహదారికి నోచుకోని చిన్నిళ్లుగారిపల్లి, శేషన్న గారి పల్లి, సీతారాంపురంతో పాటు సుమారు మరో 15 గ్రామాల ప్రజలకు ఉపయోగపడనుంది. జడ్పి నిధుల నుంచి రోడ్డు మరమ్మతు చేసేందుకు రూ.5 లక్షల నిధులు మంజూరైంది. ఫలితంగా ఆయా గ్రామాలకు చెందిన వారి ఇబ్బందులు తొలగనున్నాయి.

## బిజెపి కార్యకర్తల సమావేశం



**మైదుకూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ మైదుకూరు కార్యాలయం నందు సమావేశం నిర్వ హించడం జరిగింది. ముఖ్య అతిధులు బిజెపి ఆంధ్రప్రదేశ్ సంఘటన బాధ్యులు మధుఖర్‌జి, కడప జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి, కడప జిల్లా ఇన్చార్జ్ అంకాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, మైదు కూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మాచనూరు సుబ్బరాయుడు, జిల్లా రాష్ట కార్యదర్శి శ్రీమతి యన్ లక్ష్మీ దేవి, రాష్ట కార్య వర్గ సభ్యులు ఆరవేటి హరి కృష్ణ, జిల్లా ఎమ్మెల్సీ కన్వీనర్ సతీష్ చంద్ర, మాజీ అసెంబ్లీ అభ్యర్థి బి.పి ప్రతాప్ రెడ్డి మైదు కూరు అర్బన్ మండలం అధ్యక్షుడు రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, బి మఠం మండల అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి, చాపాడు ఓబీసీ మోర్చా నందివర్ధనాచారి నాయకులు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వివక్షలేని సమాజం కోసం కృషి జరగాలి

### వీసి ఆచార్య సూర్యకళావతి

**వైవియూ, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



అసమానతలులేని సమాజాన్ని నిర్మిం చేందుకు కృషి జరగాలని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీమతి మునగాల సూర్యకళావ తి అన్నారు." థీరీస్ ఆఫ్ గ్రూప్ డిస్క్రి మినేష న్ విత్ స్పెషల్ రిఫరెన్స్‌టు క్యాస్ట్ అండ్ ఉమెన్" అనే అంశంపైన యోగి వేమన విశ్వవిద్యాలయం నందు ఆన్ లైన్ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మునగల సూర్యకళావతి ప్రారం భించగా, విశ్వవిద్యాలయం నందలి " లైంగిక వేదింపుల నిరోధక విభాగం" డైరెక్టర్ డా. అనిత, సభ్యులు డా. బి. రమేష్, డా. పి.వి.వరప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ వెబినార్ కు ప్రధాన వక్తగా యూజీసీ, ఐసీఎస్ఎస్ఆర్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సుఖదేవ్ తోరాటే హాజరయ్యారు. ప్రపంచ సమాజంలో కులం, ప్రాంతం, లింగ బేధం, మతం, భాష, ధనం,జాతి ఇలా రకరకాల పేరుతో మను ష్యుల మ ధ్య వివక్ష అనాదిగా కొనసాగుతూ వస్తున్నది వాస్తవమే. ఇందులోనూ లిం గ బేధం పేరుతో ప్రధానంగా స్త్రీ ఎదుర్కొంటున్న అణచివేత మరియు వివక్ష మరింత అభ్యంతరకరమైనదన్నారు. వివక్ష ను రూపుమాపేందుకు మాధ్యమాలు, పత్రికలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వవి ద్యా లయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విజయ రాఘవ ప్రసాద్ , ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. క్రిష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, లైంగిక వేదింపుల నిరోధక విభాగం డైరెక్టర్ డా. అనిత, డా. బి. రమేష్ గారుబీ డా. వరప్రభాకర్ మాట్లాడుతూ సమా జంలో కొనసాగుతున్న సాంఘిక-ఆర్ధిక మరియు సాంస్కృతిక అసమానత్వాలు, వ్యవస్థలో అడుగడుగునా స్త్రీ ఎదుర్కొంటున్న వివక్షతలను ఉదాహరణలతో పేర్కొన్నారు. డా. అనిత , డా. రమేష్ మాట్లాడుతూ నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో అన్ని కోణాల్లో ప్రధాన బాధితురాలు స్త్రీ అని, స్త్రీల పట్ల ఉన్న ఈ వివక్షతను పూర్తి స్థాయిలో నిర్మూలించి, వ్యవస్థ సమత్వానికై జరిగే కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వా మ్యమవ్వా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి విద్యార్థి ప్రతిభ

**వైవియూ, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



21,22 వ తేది ఏలూరు, పచ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలలో కడప జిల్లా కు చెందిన వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ విద్యార్థి బుక్కే రంజిత్ నాయక్ లాంగ్ జంప్ పోటీల్లో 6.49 మీటర్స్ దూకి ప్రథమ బహుమతి సాదించాడు. ప్రథమ బహుమతి సాదిం చిన రంజిత్ నాయక్‌ను యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్ట్రర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి అభినందించారు. ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మాట్లాడుతూ విద్యా ర్థులు చదువు మీదే గాక రాష్ట్రస్థాయి, ప్రపంచ స్థాయి పోటీలకు హాజరై ఇంకా మంచి అవార్డులు యూనివర్సిటికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపరిడెంట్ పవన్ కుమార్ రెడ్డి, స్పోర్ట్స్ పి.డి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## డీలర్ల సంక్షేమమే అసోసియేషన్ లక్ష్యం

### రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట్రావు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 30 ప్రభాతవార్త**



రాష్ట్రంలో డీలర్ల సంక్షేమమే లక్ష్యం గా పని చేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు మండాది వెంకట్రావు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో డీలర్ల అసోసియేషన్ ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాలోను కమిటీలు ఏర్పా టు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే సీనియర్ డీలర్లను సంఘంలో సుధీర్ఘకాలం పనిచేసినవారిని కలిసి సమస్యలు తెలుసుకొంటూ తీసుకొంటున్నా మన్నారు. కమిటీలు కూడ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా కమిటి ఏర్పాటుకు జిల్లాలో పర్యటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజంపేట డీలర్ల సంఘం అధ్యక్షులు గుణకల సుబ్బరాయుడును ఆయన సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేషన్ సీనియర్ నేత నల్లబోతుల జ్యోతీశ్వరబాబు, చుండు సుధీర్, బుజ్జిబాబు, సుబ్బారెడ్డి, వెంకట సుబ్బయ్య, కోటేశ్వరచౌదరిలు పాల్గొన్నారు.

## నవంబర్ 12న జాతీయ లోకాదలత్

వాల్మీకిపురం,అక్టోబర్ 30 :ప్రభాతవార్త



నవంబర్ 12వ తేదీన జరిగే జాతీయ లోకాదలత్ కార్యక్రమం విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మెన్,జడ్జి సిహెచ్‌వి రామకృష్ణ పేర్కొన్నారు.స్థానిక కోర్టు ఆవరణంలో ఆయన పోలీసులు న్యాయవాదులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ లోకాదలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం కావాలని సూచించారు.కేసుల వల్ల సమయం వృధా.కనుక రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవాలని కోరారు.క్రిమినల్ (కాంపౌండబుల్) కేసులు,ఎన్ఐ కేసులు,బాంకు కేసులు,సివిల్ కేసులు సంభందించి ఎక్కువ కేసులు పరిష్కార దిశ సాగాలని న్యాయవాదులకు సూచించారు.ఈ సమావేశంలో వాయల్పాడు కలకడ సిఐలు సిబి సురేష్ కుమార్,సురేష్ రెడ్డి,ఎస్ఐలు వాల్మీకిపురం,కలికిరి,కలకడ,గుర్రంకొండ బిందు మాధవి,తిప్పేస్వామి,దిలీప్ కుమార్,న్యాయవాదులు పాల్గొన్నారు.

## బాబాస్కూల్ నుంచి బిట్స్ పిలాని దాకా

మదనపల్లె విద్యార్థి ప్రతిభా పాటవాలు

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని రెడ్డీస్ కాలనీకి చెందిన గణిత ఉపాధ్యాయుడు పాలేటిసుధాకర్‌రెడ్డి, మాదవీలత దంపతుల కుమారుడు ప్రణీత్‌రెడ్డి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి వివిధ విద్యాసంస్థలు నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో విశేష ప్రతిభ కనపరిచాడు. పువ్వుపుట్టగానే పరిమళిస్తుంది అన్న విధంగా 2010లో పుట్టపర్తి, ప్రశాంతి నిలయంలోని శ్రీ సత్యసాయి హయ్యర్‌సెకండరీ స్కూల్‌లో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షల్లో వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు పోటీపడిన వారిలో ప్రణీత్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు. భగవాన్ సత్యసాయి బాబా విద్యాసంస్థల్లో విద్యార్థులకు నేర్పించే స్వీయ అధ్యయనం, స్వీయ క్రమశిక్షణలను ఒంటపట్టుకొని ముందుకు సాగాడు. విద్యార్థి ప్రతిభ కనుగొని ఉపాధ్యాయులు ఇంటర్నేషనల్ మాథ్స్, ఒలింపియాడ్స్, ఇంటర్నేషనల్ ఇంగ్లీష్, ఒలింపియాడ్ నేషనల్ సైన్స్ పరీక్షల్లో 2నుంచి 10వ తరగతి వరకు ప్రతిఏటా రాస్తూ ప్రతిభ కనపరుస్తూ వచ్చాడు. 2019-20లో సీబీఎస్ఈ వారు నిర్వహించిన పరీక్షల్లో 93శాతం మార్కులు, 2021-22విద్యాసంవత్సరంలో ప్లెస్-2లో 96శాతం, ఎంబిపైసి టాపర్‌గా నిలిచాడు. 2020లో బైజుస్ సంస్థ నిర్వహించిన స్కాలర్షిప్ పరీక్ష్లో 99.6శాతం సాధించి జేఈఈమెయిన్స్‌లో ఉచిత శిక్షణకు ఎంపికయ్యాడు. ఇంజనీరింగ్‌లో ఎంట్రన్స్‌ల్లో ప్రతిభ చూపాడు. ఈఏడాది ఏప్రిల్ 14న శివనాడార్ యూనివర్సిటి ఢిల్లీ వారు నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభతో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు పొందాడు. ఇలా రాసిన అన్ని పరీక్షల్లో తన నిలకడైన ప్రతిభతో సీట్లు సాధించిన కుర్రాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఇలా విద్యాసంబందిత అంశాల్లోనే కాకుండా షటిల్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, జగ్లింగ్, వేవ్‌బోర్డు, టేబుల్ టెన్నీస్, చెస్ వంటి క్రీడల్లో, డ్రాయింగ్, పెయింటింగ్, క్రియేటీవ్ డైరెక్షన్ వంటి సృజనాత్మక అంశాల్లోనూ తనదైన ప్రతిభను కనబరుస్తూ ప్రతిభతో ఆకట్టుకొంటున్నాడు.

## ఆ భూములు మా పూర్వీకులవే

ఖాజీ మాన్యం వంశీయులు వెల్లడి

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



వక్ఫ్‌భూములగా పేర్కొంటు అనవసర రాద్దాంతం చేస్తున్న ఆ భూములు మా పూర్వీకులవేనంటూ ఖాజీ మాన్యం వంశీయులు వెల్లడించారు. ఆదివారం ఖాజీ వంశీయులు అల్లాభక్షు, సయ్యద్‌వలి, ఖాదర్‌వల్లిలు విలేకర్లతో మాట్లాడుతూ వక్ఫ్‌భూములు లీజ్ ప్రాతిపాదికన వేరొకరు కేటాయిస్తున్నారంటూ వార్త పత్రికల్లో వస్తున్న కథనాలపై వీరు స్పందించారు. 1861లో విక్టోరియా రాణి వద్ద మొత్తం 43.5ఎకరాలు రూ.14లతో తమ పూర్వీకులు కొనుగోలు చేశారన్నారు. టిప్పు సుల్తాన్ ఖాజీ మాన్యం కింద తమకు ఇచ్చిన భూమిని బ్రీటీషులు ఆక్రమిస్తే వారి వద్ద నుంచి శిస్తు చెల్లించి తీసుకోవడం జరిగిందన్నారు. ఖాజీ బురాన్ పేరుమీద నుంచి ఆయన కుమారుడు ఖాజీ జాఫర్‌సాబ్‌కు రైతువారి పట్టా ద్వారా సంక్రమించిందన్నారు. దీనికి సంబంధించి 20ఏళ్ళుగా హైకోర్టులో కేసు నడుస్తోందన్నారు. కోర్టు తీర్పు అనంతరం భూములను స్వాధీనం చేసుకొంటామన్నారు.

## పంట నమోదు సవరణ చేసుకోండి

రామసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

మండలంలోని రైతులు ఈక్రాప్ నమోదులో ఏవైనా సవరణలు ఉంటే వాటిని నవంబర్ 5లోపు సవరణలు చేసుకోవాలని ఏఓ మోహన్‌కుమార్ తెలిపారు. ఇదివరకే పంట నమోదు చేసుకొన్న జాబితాను అందుబాటులో ఆయా వార్డు పరిధిల్లో ఉంచామని తెలిపారు. వీటిలో ఏవైనా మార్పులకు రైతుబరోసా కేంద్ర సిబ్బందికి వివరాలు తెలిపాలని తెలిపారు. మండలంలో 4777మంది రైతులకు 8892 ఎకరాల్లో ఈక్రాప్ నమోదు చేసినట్లు ఏఓ తెలిపారు.

## 16 లీటర్ల నాటుసారా స్వాధీనం

ముగ్గురు అరెస్టు

పీలేరు, అక్టోబరు 30ప్రభాతవార్త



మండలపరిధిలోని గూడరేవుపల్లె - పీలేరు మార్గమద్యంలో నాటుసారా కోసం ఎస్ఈబీ పోలీసులు కాపుకాస్తుండగా ఆటోలో 16 లీటర్ల నాటుసారా తీసుకుని ఆవులయ్యగారిపల్లెకు చెందిన వెంకటరమణ, దినకర, బుక్కే నాగమ్మలు ప్రయాణిస్తుండగా ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ తమ సిబ్బందితో అనుమానం వచ్చి ఆటో తనిఖీ చేయగా అందులో 16 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించి ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేసి కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీనరసయ్య, హెచ్‌సీ రాఘవయ్య, యోగానంద, పీసీలు లోకేష్, సుధాకర్‌లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## మంత్రి రోజాను కలసిని మైనారిటీ నాయకులు

వాల్మీకిపురం,అక్టోబర్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి రోజా ఆదివారం వాల్మీకిపురం మండలం మూగలమర్రి గ్రామానికి ఆదివారం.స్థానిక గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించారు.మంత్రి అయిన తరువాత తొలిసారిగా అమ్మమ్మ ఊరు స్వస్థలానికి రావడంతో ఎంతో ఆనందదాయకంగా వుందని అన్నారు. వాల్మీకిపురంలోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని దర్శించాలని స్థానికులు కోరగా,ఎమ్మెల్యేతో కలసి సందర్శిస్తానన్నారు.ఈ సందర్భంగా పీలేరు నియోజికవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్,యువకులు ఫయాజ్,ఆసీఫ్,అజారుద్దీన్ తదితరులు మంత్రిని కలిశారు.

## ఆదర్శ మూర్తి జగజ్జీవన్‌రావుకు మర్యాద ఇదేనా

పీలేరు, అక్టోబరు 30 ప్రభాతవార్తః



పేద బడుగు వర్గాల కోసం సామాజిక న్యాయం రాజ్యాంగంలో బడుగులకు సమన్యాయం జరగాలని అప్పట్లోనే రాజ్యాంగంలో చర్చించిన రాజకీయ నాయకుడు బడుగు వర్గాల పెన్నిది, ఆదర్శ మూర్తి జగ్జీవన్‌రావుకు మనం ఇచ్చే మర్యాద ఇదేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత హైస్కూల్ పీలేరు- గూడరేవుపల్లె మార్గంలో ఉన్న ముళ్లపొదల్లో జగజ్జీవనరావు విగ్రహాన్ని వదిలివేయడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు వాపోతున్నారు. అనునిత్యం అదే మార్గంలో ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, మేథావులు తిరిగే రహదారిపక్కలోనే మాజీ ఉప ప్రధాని జగజ్జీవనారవు విగ్రం ఎండకు ఎండి వానకు తడిసి దర్శమిస్తుండటంతో ఏడాదిలో ఆయన జయంతి వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించే కమిటీలైన ఇకనైనా ఆయనకు నీడను కల్పిస్తారని పలువురు కోరుతున్నారు.

## బాత్‌రూమ్‌లో కాలు జారిపడి మహిళ మృతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



బాత్‌రూమ్‌లో కాలు జారిపడి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం మదనపల్లెలో జరిగింది. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో కాపురం ఉన్న ప్రభాకర్ భార్య శారదమ్మ(60) ఇంటిలో ఉన్న బూత్‌రూమ్‌లోకి వెళ్ళి ప్రమాదవుశాత్తు కాలుజారీ కిందపడి అపస్మారక స్థితికి చేరుకొంది. కుటుంబ సభ్యులు బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## అనుమానుతులపై అప్రమత్తంగా ఉండండి

కార్డెన్‌సర్చ్‌లో సిఐలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీలో ఆదివారం ఉదయం రెండవ పట్టణ సిఐ మురళిక్రిష్ణ, రూరల్ సిఐ సత్యనారాయణలు కలసి కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి అద్దెకు ఇంటిని అడిగినపుడు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, అడ్రస్‌ప్రూఫ్‌లు అడగాల్సిందిగా తెలిపారు. వాహనాలు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. అక్రమ మద్యంపై తమకు రహస్యంగా సమాచారం అందివ్వాలని తెలిపారు. వాహన తనిఖీల్లో రికార్డులు సక్రమంగా లేనివాటిని 19 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. నిషేదిత గుట్కాలు కలిగి ఉన్న రాధాక్రిష్ణ అనే వ్యక్తి చిల్ల కొట్టు దుకాణంనుంచి సుమారు 22గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అరాచక పాలనకు అంతం తప్పదు

జనసేనపార్టీ జిల్లా సెక్రటరీ సనాఉల్లా

రామసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ఆరాచక, అప్రజాస్వామికంగా పాలన సాగిస్తోందని రాబోయే 2024 ఎన్నికల్లో వైకాపాకు అంతం తప్పదని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాసెక్రటరీ సనావుల్లా తెలిపారు. ఆదివారం చెంబుకూరు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేవంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ అన్ని విధాల పూర్తిగా వెనుకబడిపోయిందని, రాయలసీమ అభివృద్ది కోరుకునేవారు రెండు నాలుకల దోరణి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విశ్వనాథ్, లక్ష్మీపతి, గడ్డం లక్ష్మీపతి, క్రాంతి, సికింధర్, వంశీ మనోజ్, కిరణ్ తదిరతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

కేవి.పల్లె, అక్టోబరు 30 ప్రభాతవార్తః



మండలంలోని తీతవకుంటపల్లె పంచాయతీ కుమ్మరపల్లెలో శ్రీశ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ఈఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ జిలాని వంద మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించబడునని చుటుపక్కల గ్రామ ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జమాల్ హెల్త్ సెంటర్, ఖూన్‌కారిస్తా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 30, ప్రభాతవార్త:



స్థానిక జమాల్ హెల్త్ కేర్ సెంటర్ ప్రాంగణంలో ప్రముఖ వైసీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ జమాల్ బాషా పుట్టిన రోజు సందర్భంగా డా.మురాద్ హెల్త్ కేర్ సెంటర్, ఖూన్‌కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కడప డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, జమాల్ బాషా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు రక్తదానం చేసి రోగులకు తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ముమ్ముందు కూడా డా.మురాద్ హెల్త్ కేర్ సెంటర్, ఖూన్‌కారిస్టా కడపలో రక్తదానంతో పాటు మరిన్ని ఉపయోగకరమైన సేవలు ప్రజలకు అందించాలని కోరారు. డా.మురాద్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. డా.మురాద్ హెల్త్ కేర్ సెంటర్ తరుపున యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ఖూన్ కా రిస్టా చైర్మన్ ఎం.తారిఖ్ అలీ, హయత్ బాషా, బృహదా బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్స్ శ్యాం, రాము, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డైరెక్టర్ ఛాంబర్ ప్రారంభం

పీలేరు, అక్టోబరు 30ప్రభాతవార్తః



స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఏర్పాటుచేసిన డైరెక్టర్ చాంబర్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించేదిశగా డైరెక్టర్ చాంబర్‌ను డిపో ఆవరణంలో ఏర్పాటుచేసి కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం డైరెక్టర్ రాజారెడ్డిని దుశ్శాలువతో సన్మానించారు. పలువురు ఆర్టీసీ కార్మికులు వారి సమస్యలను మంత్రిగారికి విన్నవించారు. ఈకార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, డీపీటీఓ జగదీష్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్,సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా,డీఎం బండ్లకుమార్, కార్మికులు పాల్గొన్నారు.

## కలికిరిలో సీఆర్‌పీఎఫ్ పోలీసు ర్యాలీ విజయవంతం

కలికిరి, అక్టోబరు 30 ప్రభాతవార్తః

కలికిరి మండల కేం ద్రంలో మాజీ కేంద్ర హోమ్‌శాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాలెం నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు కలికిరి క్రాసు రోడ్డు నుంచి జేఎన్‌టీయూ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సర్దార్ వల భాయ్ పటేల్ హోం శాఖ ద్వారా దేశానికి అందించిన సేవలను కమాండెంట్ ప్రజలకు వివరించారు. దీంతో పోలీసు ర్యాలీ విజయవంతం అయ్యింది. ఈ ర్యాలీలో ఏఎస్ఐ మధుసూధనాచారి, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, పోలీసులు గిరి,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో ఎన్నికలు ఏకగ్రీవం

పీలేరు, అక్టోబరు 30ప్రభాతవార్తః



ఏపీ ఎన్జీవో ఎన్నికలు ఆదివారం పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పీలేరు తాలూకా అధ్యక్షులుగా వై.రెడ్డెప్ప, కార్యదర్శిగా రాజశేఖర్, కోశాధికారిగా రెడ్డిశేఖర , అసోసియేట్ అద్యక్షులుగా మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్యామల, మనిమంజరి, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసర్‌రావ్, ఉమాపతి, అనిత, అన్నపూర్ణలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

- ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ

కడప కార్పొరేషన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తాం, ఆయన ఆశయాల సాధనాల కోసం పని చేస్తామని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ అన్నారు. ఆదివారం స్థానిక ఇంజినీరింగ్ భవన్‌లో కడప, అన్నమయ్య జిల్లాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముందుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే కాలానికి సంబంధించి కార్యాచరణ, ప్రణాళికలు గురించి చర్చించారు. అనంతరం రెండు జిల్లాలకు సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ హెచ్‌వో ఈరన్న, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సునీల్, గౌరవ సలహాదారులు గోపాల్, ఇంజినీరు వేణుగోపాల్, ప్రొఫెసర్ వినోదిని మాట్లాడారు. సభ్యులు సహకారంతో వ్యవస్థను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. పేద విద్యార్థులకు చేయూతను అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామన్నారు. కడప జిల్లా అధ్యక్షులుగా రాజశేఖర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా వెంకటరావులను ఎన్నుకున్నారు. రెండు జిల్లాలకు సంబంధించిన నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సభ్యులు, ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బార్మీ అన్నదానం పుణ్యకార్యం

టీడీపీ నాయకులు అమీర్‌బాబు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 30, ప్రభాతవార్త:



రాజారెడ్డివీధిలో మహ్మద్ ప్రవక్త జన్మదిన మాసం పురస్కరించుకొని బార్మీ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు పాల్గొని పేదలకు అన్నదానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మిలాదున్నబీ మాసం సందర్భంగా మానవ సేవయే మాధవ సేవగా పేదలకు ధనవంతులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించినప్పుడే అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉంటాయని అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, ప్రతి ఏడాది వీరు సేవా కార్యక్రమాలు చేస్తున్న బృందానికి అభినందనలు తెలిపారు. నేను వారందరికీ అందుబాటులో ఉంటూ సహాయం చేసేందుకు ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీ అంగడి మౌలా, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి సీఎస్ నాసర్ అలీ, షేక్ చాంద్‌బాషా, ఫరీద్ అహ్మద్‌షేక్ పాల్గొన్నారు.

## కె.ఆర్.సూర్యనారాయణను సత్కరించిన ఉపాధ్యాయులు

రాయచోటి.అక్టోబర్ 30 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంనకు విచ్చేసిన ఏపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణను ఆదివారం ఏసియుఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కె.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శులు నరసింహులు దుశ్శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా కె.ఆర్.సూర్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించడానికి తాము సాయశక్తులా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

## వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

నిమ్మనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని వాల్మీకులను గిరి జన జాబితాలో చేర్చాలని వాల్మీకి సంఘ వ్యవస్థాపకులు పొదల నరసింహులు, మదనపల్లె నియోజకవర్గ వాల్మీకిసంఘ అధ్యక్షులు పులిశ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక సాయిబాబ గుడిలో ఏర్పాటుచేసిన వాల్మీకిసంఘ మండల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో మండల సమావేశాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల వాల్మీకిసంఘ అధ్యక్షులుగా జి.భాస్కర్, ఉపాధ్యక్షులుగా నారాయణ, రామచంద్ర, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, అధికార ప్రతినిధిగా శ్రీరాములు, ట్రెజరర్‌గా నాగరాజు, మండల మహిళా కమిటీలో అధ్యక్షులుగా రెడ్డిరాణి, ఉపాధ్యలుగా శ్యామలాలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## పెద్దముడియం మండల కేంద్రంలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, అక్టోబరు 30, ప్రభాతవార్త:



పెద్దముడియం మండల కేంద్రంలో ఆదివారం తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఆయన గ్రామంలో సుంకులమ్మ తల్లికి పూజలు చేసి టెంకాయ కొట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలోని యువకులు, మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వైసీపీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలోనూ, గ్రామాలలోనూ చేసిన అభివృద్ధి ఏమీ లేదని ముస్లింలకు ఇచ్చే దుల్హన్ పథకం ఆంక్షలు పెట్టడం శోచనీయమని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, హుసేన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, రహ్మాతుల్లా, చక్రవర్తి, నరసింహారెడ్డి, రామ్‌రెడ్డి, మంగళ గురప్ప, శేషు, చిన్న నారాయణ, సుబ్బయ్య, శ్రీనివాసులు, చాంద్‌బాషా, సాయి, పాములేటి, ఉపేంద్ర, రామిరెడ్డి, భరత్, మాబాసా, చిన్న బాషా, కుంటి బాషా, హుసేనయ్య, శశిభూషణ్, రజాక్, సాదక్, సుభాన్, కృష్ణుడు, పోలీసు కొండాంరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్, బొల్లవరం రామసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, చిన్న వెంకటేష్, ఎల్‌వీ సుబ్బారెడ్డి, అంజిరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, బ్రహ్మయ్య, సుధీర్‌రెడ్డి, బాబురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నెమలిదిన్నె వెంకటేశ్వరరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఇస్మాయిల్, షరీఫ్, బ్రహ్మానందరెడ్డి, జె.కొట్టాలపల్లె మస్తాన్, శివారెడ్డి, పేతురు, బైపురెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సంజీవ, ఓబులేసు, భరత్‌రెడ్డి, వవాసు, ద్వారక, మహేష్, శివరాంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, వలీ రామారెడ్డి, దేవగుడి యూత్ పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, మైలవరం రాజారెడ్డి, నాగరాజుపల్లి శ్యాంసన్, తెదేపా నాయకులు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## యల్లమ్మ దేవతను దర్శించుకున్న పర్యాటక శాఖామంత్రి

కలికిరి, అక్టోబరు 30 ప్రభాతవార్తః

కలికిరి గ్రామ దేవతగా వెలసిన శ్రీయల్లమ్మ దేవత అమ్మవారిని ఆదివారం రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ఆర్‌కే రోజా దర్శించుకున్నారు. ఆలయానికి పర్యాటక శాఖామంత్రి విచ్చేస్తున్నారని తెలియడంతో ఆలయ ధర్మకర్తలు, వైసీపీ నాయకులు మంత్రికి పూర్ణకుంభాభిషేకంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి ఆలయ అర్చకులు తీ్థ పస్రాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గుట్టపాలెం సర్పంచి ఆర్ వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి కలికిరి సర్పంచి తనయుడు యోగేష్‌రెడ్డి, యువనాయకులు శ్రావన్‌కుమార్, పంచాయతీ వార్డు మెంబర్ అజయ్‌కుమార్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న టమోటా ధరలు

ఆందోళనలో రైతులు

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



టమోటా ధరలు గత నాలుగురోజులుగా తగ్గుముఖం పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం టమోటా మార్కెట్‌యార్డులో పదికేజీల టమోటా బాక్స్ రూ.190నుంచి 200ల వరకు ధర పలికింది. గతంలో రూ.300లనుంచి 400ల వరకు ధర పలికిన టమోటా ధరలు ఉన్నఫలంగా ధరలు తగ్గడంతో రైతులు నష్టాలు చవిచూస్తున్నారను. వర్షం వల్ల టమోటాలు దెబ్బతినడం, బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడంతో ధరలు తగ్గుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా మార్కెట్‌కు టమోటాలు అత్యధికంగా దిగుబడి వస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు టమోటా పంట బాగా దెబ్బతింది. సాగు కూడా ఎక్కువుగా ఉండడం వల్ల ధరలు రోజురోజుకు తగ్గుతున్నాయి.

## వృద్ధులకు సహాయ సహకారాలు అందించాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 30, ప్రభాతవార్త :



వృద్ధులకు ప్రతి ఒక్కరు సహాయ, సహకారాలు అందించాలని నా నేస్తం ట్రైబల్ వెల్ఫేర్ సొసైటి నిర్వాహకురాలు బుక్కే పుత్తడి పూర్ణశంకర్ అన్నారు. పులివెందులలోని వైఎస్ చిన్నకొండారెడ్డి కాలనీలోని ఆశ్రమంలోని వృద్ధాశ్రమానికి ఆదివారం ఆమె దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా షబ్బీర్‌వలి

వేంపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త :



కడప జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా వేంపల్లెకు చెందిన ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్, సాదక్‌రైస్‌మిల్ ప్రొప్రైటరు షబ్బీర్‌వలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ప్రొద్దుటూరులో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. షబ్బీర్ వల్లి ఎంపిక పట్ల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపా మూడు రాజధానులు ఒక బూటకం

వేంపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త :



వైకాపా మూడు రాజధానులు ఒక బూటకం అని, వికేంద్రీకరణ పాట ఒక నాటకం అని ఏపీసీసీ రాష్ట్ర వ్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాల ప్రకారం గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల నిధులు, విధులు, అధికారులు బదలాయిస్తే దానిని అధికార పాలనీ వికేంద్రీకరణ అంటారు. ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మీడియా ఈ అధికార వికేంద్రీకరణ చేయమని అడుగుతోంటే జగన్ ప్రభుత్వం చేయడం లేదని, వున్న అధికారాలనే లాగేస్తున్నారని తులసిరెడ్డి అన్నారు.

